ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.05.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజాపంపిణీ వ్యవస్థ ఆధునికీకరణ పథకాన్ని కొనసాగించడానికి కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలియచేసింది.
2. ఎన్నికల కమీషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల రివిజన్ చట్టబద్ధతను సుప్రీం కోర్టు ఈ రోజు ఆమోదించింది.
3. దేశ ప్రగతికి ఈశాన్య ప్రాంతం అభివృద్ధి అతి ముఖ్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చెప్పారు.
4. IPL క్రికెట్ లో ఈ సాయంత్రం న్యూ చండీ గఢ్ లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది.

**CABINET**

రేషన్ రవాణా, డీలర్ల మద్దతు సాంకేతిక పరిజ్ఞాన ఆధునికీకరణతో సహా ప్రజా పంపిణీ వ్యవస్థ ( PDS) ఆధునీకరణ పథకాన్ని 2031 మార్చి వరకు కొనసాగించేందుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈరోజు ఆమోదం తెలిపింది. "స్కీమ్ ఫర్ అసిస్టెన్స్ ఇన్ రేషన్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హ్యాండ్లింగ్-ఇన్‌కమ్ విత్ ఆటోమేషన్ ఇన్ పీడీఎస్" అని పిలిచే ఈ సమగ్ర పథకానికి 16వ ఆర్థిక సంఘం కాలపరిమితిలో, కేంద్ర వాటాగా 25 వేల 530 కోట్ల రూపాయల వ్యయంతో ఆమోదం లభించింది. న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఈ పథకం ఆహార ధాన్యాల అంతర్-రాష్ట్ర రవాణాకు రాష్ట్ర సంస్థలకు సహాయం అందిస్తుందని, సరసమైన ధరల దుకాణాలకు మద్దతు ఇస్తుందని ప్రజా పంపిణీ వ్యవస్థ ఆధునీకరణకు తోడ్పడుతుందని చెప్పారు. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే 81.35 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వ నిబద్ధతను నెరవేర్చడానికి ఈ పథకం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న పీడీఎస్ పథకానికి ఇది ప్రత్యామ్నాయం కాదని ఆయన

స్పష్టం చేశారు. కేంద్ర మంత్రివర్గం 'సార్థక్-పీడీఎస్ ఫేజ్-2'కు ఆమోదం తెలపడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

**SHAH – CABINET:**

కేంద్ర మంత్రివర్గం సార్థక్-పీడీఎస్ ఫేజ్-2 కోసం ఇరవై ఐదు వేల ఐదు వందల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఆమోదించడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు హర్షం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన పథకాలను మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా మార్చేందుకు ప్రభుత్వం వాటిని సాంకేతికతతో ఆధునికీకరిస్తోందని అమిత్ షా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లబ్ధిదారుల రిజిస్ట్రీ రూపకల్పన, జీపీఎస్ ట్రాకింగ్ క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ వంటి హైటెక్ వ్యవస్థల ద్వారా చౌక ధాన్యాలు, ఇతర పథకాలు వంద శాతం ప్రయోజనాలు పేదలకు అందుతాయని హోంమంత్రి జోడించారు. రాష్ట్రాల పెరుగుతున్న రవాణా ఖర్చులకు ఆర్థిక సహాయం అందించడానికి రేషన్ దుకాణాల వేతనాన్ని పెంచడానికి కూడా ఇందులో నిబంధనలు చేర్చినట్లు ఆయన తెలిపారు.

NSD

**SC-SIR**

భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (SIR) చట్టబద్ధతను సుప్రీంకోర్టు ఈరోజు సమర్థించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని ఆర్టికల్ 324 దాని ప్రకారం రూపొందించిన నిబంధనల ప్రకారం 'SIR' నిర్వహించే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని కోర్టు పేర్కొంది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల రాజ్యాంగ ఆవశ్యకతను 'SIR' మరింత ముందుకు తీసుకెళ్తుందని అభిప్రాయపడింది. బీహార్‌లో 'SIR' నిర్వహించేందుకు గత ఏడాది జూన్‌లో ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. మరో కేసు విచారణ సందర్భంగా, 2023లో మణిపూర్‌లో జరిగిన హింసాకాండకు సంబంధించిన కొనసాగుతున్న విచారణను వేగవంతం చేయాలని సుప్రీంకోర్టు ఈరోజు పేర్కొంది. అధికారుల నుండి తాజా నివేదికను కోరింది. ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) నివేదిక ప్రకారం,

400 కంటే ఎక్కువ మంది నిందితులపై 207 కేసులలో ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జైమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం గమనించింది.

ఇంకో కేసులో, 9వ తరగతి విద్యార్థుల కోసం కనీసం రెండు స్థానిక భారతీయ భాషలతో సహా మూడు భాషలను తప్పనిసరిగా చదవాలనే CBSE విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించడానికి సుప్రీంకోర్టు ఈరోజు అంగీకరించింది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం, CBSE, NCERT లకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కోరింది.

NSD

**SC- ONLINE HEARINGS:**

ప్రస్తుత వడగాల్పుల పరిస్థితుల దృష్ట్యా కేసుల విచారణకు ఆన్‌లైన్ ద్వారా హాజరుకావాలని భారత సుప్రీంకోర్టు ఈరోజు బార్ అసోసియేషన్ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసింది. అయితే ఈ విషయంలో తాము ఎలాంటి న్యాయపరమైన ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది. దేశ రాజధానిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీలోని అన్ని కోర్టులు ఆన్‌లైన్‌లో విచారణలు జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జైమాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించింది. పశ్చిమ ఆసియా సంక్షోభం నేపథ్యంలో అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవడానికి, ప్రస్తుతానికి సోమవారం, శుక్రవారాల్లో ఆన్‌లైన్ ద్వారా విచారణలు నిర్వహించాలని సీజేఐ జస్టిస్ కాంత్ అంతకుముందు అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను కోరారు.

NSD

**EVE PRESIDENT VISIT**

దేశం యొక్క సమగ్ర పురోగతికి ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి ఎంతో కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు అన్నారు. గ్యాంగ్‌టక్‌లో జరిగిన సిక్కిం విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ఆవిష్కరణలు, సరికొత్త ఆలోచనలు పరస్పర నమ్మకం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

బైట్ ... రాష్ట్రపది ద్రౌపది ముర్ము

గ్యాంగ్‌టక్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'పింక్ సిటీ రన్నర్-ఆమా దిదీ బహిని బస్సు సేవ' అనే ప్రజా రవాణా సేవలను రాష్ట్రపతి ముర్ము జెండా ఊపి ప్రారంభించారు.

NSD

**PM-HEATWAVE**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా దేశవ్యాప్తంగా ఉన్న పౌరులందరూ అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని ( హైడ్రేటెడ్‌గా ఉండాలని), మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లడం వీలైనంత వరకు నివారించాలని, ఇళ్ల నుంచి బయటకు వచ్చేటప్పుడు మంచినీటిని వెంట తీసుకెళ్లాలని ఈ కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో ఇతరులకు కూడా మంచినీరు అందిస్తూ సహాయం చేయాలని ప్రధానమంత్రి మోదీ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో సూచించారు.

NSD

**ASSAM-UCC:**

అసోం శాసనసభ ఈరోజు ఉమ్మడి పౌర స్మృతి ( UCC) బిల్లును ఆమోదించింది. దీంతో ఇటువంటి చట్టాన్ని ఆమోదించిన ఈశాన్య ప్రాంతంలోనే మొదటి రాష్ట్రంగా, దేశంలోనే మూడవ రాష్ట్రంగా అసోం నిలిచింది. సోమవారం 16వ అసోం శాసనసభ మొదటి సమావేశాల సందర్భంగా ప్రవేశపెట్టిన ఈ బిల్లును, సమావేశాల ముగింపు రోజైన ఈరోజు సభ ఆమోదించింది. అసోం ప్రభుత్వం సోమవారం శాసనసభలో 'ది యూనిఫాం సివిల్ కోడ్, అసోం, బిల్లు, 2026'ను అధికారికంగా ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తరఫున అసోం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అతుల్ బోరా ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. వివాహం, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి విషయాలలో రాష్ట్రంలోని నివాసితులందరికీ ఒకే విధమైన పౌర చట్టపరమైన విధివిధానాలను ఏర్పాటు చేయడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. రాజ్యాంగపరమైన రక్షణలు సాంప్రదాయ పద్ధతులను కాపాడేందుకు ఈ బిల్లు షెడ్యూల్డ్ తెగలను దీని పరిధి నుండి మినహాయించింది.

NSD

**BALOCHISTAN-HUMAN RIGHTS:**

పాకిస్తానీ భద్రతా దళాలు జరిపినట్లుగా ఆరోపణలు వస్తున్న మహిళలతో సహా బలూచ్ పౌరుల బలవంతపు అదృశ్యాల ఉధృతిని పలు ప్రముఖ మానవ హక్కుల సంఘాలు విద్యార్థి సంఘాలు ఈరోజు తీవ్రంగా ఖండించాయి. దీనివల్ల బాధిత కుటుంబాలకందరికీ ఈద్ పండుగ అనేది ఒక దుఃఖమైన, అనిశ్చితిగా తమ ప్రియమైన వారి నుండి ఎదురైన బాధాకరమైన వియోగ కాలంగా మారిందని ఈ సంస్థలు పేర్కొన్నాయి. పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రానికి చెందిన బలూచ్ స్టూడెంట్స్ కౌన్సిల్ ( BSC)

సమాచారం ప్రకారం, ఆ సంస్థ పంజాబ్ ఇస్లామాబాద్ విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు బలవంతంగా అదృశ్యం చేయబడ్డారు.

**NSD**

**BADMINTON---SINGAPORE-OPEN**

సింగపూర్ ఓపెన్ బాడ్మింటన్ పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో ఈరోజు భారత షట్లర్ హెచ్.ఎస్. ప్రణయ్, ప్రపంచ ఐదో ర్యాంకర్ ఇండోనేషియాకు చెందిన జొనాథన్ క్రిస్టీపై సంచలన విజయం సాధించాడు. అయితే, 32వ రౌండ్‌లో జరిగిన మరొక మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్, సింగపూర్‌కు చెందిన లో కీన్ యూ చేతిలో ఓటమి పాలయ్యాడు.

**NSD**

**IPL:**

ఐపీఎల్ క్రికెట్‌లో, ఈ సాయంత్రం న్యూ చండీగఢ్‌లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడిపోయిన జట్టు టోర్నమెంట్ నుండి నిష్క్రమిస్తుంది, కాగా విజేతగా నిలిచిన జట్టు ఫైనల్‌లో చోటు దక్కించుకోవడం కోసం శుక్రవారం జరిగే క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడుతుంది.

**NSD**

**CABINET**

The Cabinet Committee on Economic Affairs (CCEA) today approved the continuation of the scheme to modernise the public distribution system (PDS) including ration transport, dealer support and technology upgrades, till March 2031. The umbrella scheme called "Scheme for Assistance in Ration Transport and Handling-Income with Automation in PDS" (SARTHAK PDS) has been cleared in the 16th Finance Commission cycle award period, with an outlay of 25 thousand 530 crore rupees as Central share. Briefing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the scheme will provide assistance to state agencies for intra-state movement of food grains,will support fair price shops and help in modernisation of public distribution system.

**[S/B-ASHWINI-35 SECS]**

The Minister said, the Scheme will work towards fulfilling the Government's commitment to 81.35 crore persons covered under the National Food Security Act. He

said, the scheme is not replacement of the existing PDS scheme. Home Minister Amit Shah has hailed the approval of SARTHAK-PDS Phase-2 by the Union Cabinet.

**SHAH – CABINET:**

Home Minister Amit Shah today hailed the approval of over twenty five thousand five hundred crore rupees for SARTHAK-PDS Phase-2 by the Union Cabinet. In a social media post, Mr Shah said that the government is equipping poverty alleviation schemes with technology to make them more transparent and convenient. The Home Minister added that through high-tech systems such as AI-enabled beneficiary registry creation, GPS tracking, and QR code tagging, hundred per cent benefits of affordable grains and other schemes will be delivered to the poor. He also said that provisions have been made to provide economic support for the increasing logistic costs of states and to increase the remuneration of ration shops.

**<><><>**

The Supreme Court today upheld the legality of the Special Intensive Revision (SIR) of the electoral rolls being conducted by the Election Commission of India (ECI). The Court held that the Election Commission has the power to conduct SIR under Article 324 of Representation of the People Act, 1950, and the Rules made thereunder. It observed that SIR advances the Constitutional imperative of free and fair elections. The top court pronounced the judgment in the writ petitions, which challenged the notification issued by the ECI in June last year to conduct SIR in Bihar. Hearing another case, the Apex Court today said the ongoing trial related to the 2023 violence in Manipur needs to be expedited and sought a status report from the authorities. A bench comprising Chief Justice of India Surya Kant and Justice Joymalya Bagchi noted that, according to an SIT report, chargesheets had been filed in 207 cases against more than 400 accused persons. In another case, the Supreme Court today agreed to examine a plea challenging a CBSE policy mandating the study of three languages, including at least two native Indian languages, for Class 9 students. The Apex Court issued notices to the Centre, CBSE and the NCERT and sought their replies within two weeks.

**SC- ONLINE HEARINGS:**

Supreme Court of India today made an appeal to all members of the Bar to attend hearings of cases online due to the prevailing heatwave conditions, observing that it cannot issue judicial directions in this regard. A bench comprising Chief Justice of India Surya Kant and Justices Joymalya Bagchi and Vipul M Pancholi was hearing a plea seeking directions that all courts in Delhi conduct proceedings online in view of the

soaring temperatures. CJI Kant had earlier requested the chief justices of all the high courts to conduct hearings online on Mondays and Fridays for the time being to reduce avoidable expenditure in the wake of the West Asia crisis.

President Droupadi Murmu today said that development of the North East is vital for the country's overall progress. Addressing the convocation ceremony of Sikkim University in Gangtok, the President urged students to contribute to nation-building through innovation, ideas and mutual trust. Earlier in the day, President Murmu flagged off a women-centric public transport service titled Pink City Runner-Aama Didi Bahini Bus Sewa in Gangtok.

Prime Minister Narendra Modi has urged citizens across the country to take all possible precautions amid soaring temperatures being witnessed in different parts of the country. In a social media post, Mr Modi advised people to keep themselves hydrated, avoid stepping out during peak afternoon hours, carry water when stepping out of homes and extend help to others by offering them water during the harsh weather conditions.

**ASSAM-UCC:**

The Assam Legislative Assembly today adopted the Uniform Civil Code Bill, making Assam the first state in the North East and the third state in the country to adopt such legislation. The Bill, introduced during the first session of the 16th Assam Legislative Assembly on Monday, was passed by the House today on the concluding day of the session. The Assam Government had formally introduced The Uniform Civil Code, Assam, Bill, 2026 in the Assembly on Monday. Assam Parliamentary Affairs Minister Atul Bora tabled the Bill on behalf of Chief Minister Himanta Biswa Sarma. The legislation seeks to establish a single civil legal framework for all residents of the state in matters relating to marriage, divorce, succession, and live-in relationships. The Bill excludes Scheduled Tribes from its purview in order to preserve constitutional protections and customary practices, while replacing religion-based personal laws with a common framework aimed at ensuring equality and gender justice. Under the marriage provisions, the Bill mandates monogamy and prescribes a uniform legal age of 21 years for grooms and 18 years for brides. At the same time, it safeguards cultural and religious diversity by allowing marriages to be solemnized through any existing religious ceremony, custom, or traditional practice. Speaking to the media after the passage of the Bill, Chief Minister Himanta Biswa Sarma said the legislation would now be sent to the Governor of Assam and subsequently forwarded to the President of India for assent. He stated that the Uniform Civil Code would be enforced in the state soon after receiving Presidential approval. The Chief Minister said the adoption of the Uniform Civil

Code was one of the commitments made in the ruling alliance’s election manifesto and described the passage of the Bill during the very first session of the newly constituted Assembly as a historic achievement.

**BALOCHISTAN-HUMAN RIGHTS:**

Several leading human rights organisations and student bodies today strongly condemned the escalating wave of enforced disappearances of Baloch civilians, including women, across Pakistan, allegedly carried out by Pakistani security forces. These organisations said that for many affected families, Eid has turned into a period of grief, uncertainty and painful separation from their loved ones. According to the Baloch Students Council (BSC) of Pakistan’s Punjab province, multiple students affiliated with the organisation's Punjab and Islamabad chapters have been forcibly disappeared. Meanwhile, another Baloch woman, Habiba Peerjan, a resident of the Nazarabad Tump region in Balochistan, who is currently based in Karachi, was forcibly disappeared by Pakistani security forces on May 25 following a raid at her residence in Baldia Town. According to the Baloch Women Forum, the repeated targeting of Baloch women through enforced disappearances highlights a deeply troubling system of repression and collective punishment. Condemning the incident, Paank, the Baloch National Movement's Human Rights Department, demanded the immediate and safe release of Habiba, while calling on the Pakistani authorities to end the ongoing practice of enforced disappearances and harassment of families in Balochistan and Karachi.In Singapore Open Badminton, Indian shuttler H.S. Prannoy stunned fifth-ranked Jonatan Christie of Indonesia in the first-round of Men's Singles today. However, in another Round of 32 match, Kidambi Srikanth lost to Singapore’s Loh Kean Yew.

In IPL Cricket, Sunrisers Hyderabad will face Rajasthan Royals in the eliminator match at New Chandigarh this evening. The match will start at 7:30 PM. The team that loses the Eliminator exits the competition, while the winner will take on Gujarat Titans in the second Qualifier to be played on Friday for a place in the final.